

లక్ష్మీనర్సింహస్వామి వారి కల్యాణోత్సవంలో పాల్గొన్న భక్తులు

### వైభవంగా స్వామి వారి కల్యాణం

జఫర్‌గఢ్, నవంబర్ 5 : జఫర్‌గఢ్‌లోని శ్రీ వేల్పుగొండ లక్ష్మీనర్సింహస్వామి వారి కల్యాణోత్సవాన్ని ఆదివారం వైభవంగా నిర్వహించారు. అర్చకులు స్వామి వారి కల్యాణం కనుల పండువలా జరిపించారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరివచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం సీతారామచంద్రస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. సాయంత్రం గ్రామంలో గరుఢ వాహనంపై స్వామి వారి ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు వెంకటాచారి, శ్రీనివాసాచారి, భక్తులు పాల్గొన్నారు.

### బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేత

స్టేషన్ ఘన్‌పూర్, నవంబర్ 5 : మండలంలోని తాటికొండ గ్రామానికి చెందిన ఎం భిక్షపతి (65) శనివారం అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మండల వైస్ ఎంపీపీ చల్లా సుధీర్‌రెడ్డి, సర్పంచ్ చల్లా ఉమాసుధీర్ రెడ్డి దంపతులు బాధిత కుటుంబాన్ని పరామర్శించి, రూ. 5 వేలు ఆర్థిక సాయం అందజేశారు. వారి వెంట ఉప సర్పంచ్ మారపాక రాములు, బలిజ రాజు, బీ యాదగిరి, బీ కొమురమ్మ, బొల్లం శోభ, పులి రవి, యూత్ అధ్యక్షుడు బొల్లం నాగరాజు, రాజు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

### చెక్‌పోస్ట్ పరిశీలన..

జఫర్‌గఢ్, నవంబర్ 5 : ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు.. జఫర్‌గఢ్ శివారు నల్లబండ సమీపంలో ఏర్పాటు చేసిన పోలీస్ చెక్ పోస్టును తహసీల్దార్ ఆంజనేయులు ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా చెక్‌పోస్ట్ వద్ద విధు లు నిర్వర్తిస్తున్న సంబంధిత అధికారులకు, పోలీసులకు పలు సూచనలు ఇచ్చారు. ఎన్నికల సందర్భంగా డబ్బులు, బంగారం, మద్యం అక్రమంగా తరలించే అవకాశాలు ఉన్నాయన్నారు. సం బంధిత అధికారులు ప్రతి వాహనాన్ని తనిఖీ చేయాలని సూచించారు. ఆర్ఐ అనిల్ బాబు, పోలీస్ అధికారులు ఉన్నారు.



చెక్ పోస్టును పరిశీలిస్తున్న ఆంజనేయులు

# బీఆర్ఎస్ నిర్ణయమే శిరోధార్యం

- అసత్యాలు, అబద్ధాలే ప్రతిపక్షాల ఆయుధాలు
- అభివృద్ధి, సంక్షేమ పథకాలే బీఆర్ఎస్ ఆయుధాలు
- ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి
- కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే ఆగమైపోతాం
- కలిసి పని చేద్దాం, ఘన్‌పూర్ గడ్డపై గులాబీ జెండా ఎగరేద్దాం
- ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి

వేలేరు, నవంబర్ 5 : బీఆర్ఎస్, సీఎం కేసీఆర్ మాటే శిరోధార్యంగా ప్రతి ఒక్కరూ పార్టీ గెలుపు కోసం పని చేయాలని, ఆ వర్గం, ఈ వర్గమంటూ ఏమి లేదని మనమంతా ఒక్కటే సీఎం కేసీఆర్ వర్గమని ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి నాయకులు, కార్యకర్తలకు సూచించారు. ఆదివారం మండలంలోని సోడాషపల్లిలోని ఆయన నివాసంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి, రైతుబంధు సమితి రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్యే తాటికొండ రాజయ్యతో కలిసి స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గంలోని ఏడు మండలాల బీఆర్ఎస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలతో సమన్వయ సమావేశాన్ని బీఆర్ఎస్ వేలేరు మండలాధ్యక్షుడు ఎం నర్సింహారావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ పల్లా మాట్లాడుతూ అసత్యాలు, అబద్ధాలు మాత్రమే ప్రతిపక్షాల ఆయుధాలని, అభివృద్ధి, సంక్షేమ పథకాలే బీఆర్ఎస్ ఆయుధాలన్నారు. ప్రతిపక్షాల అబద్ధాలను తిప్పికొట్టాలని, రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రతి ఒక్కరికీ వివరించాలన్నారు. ఐక్యంగా ముందుకు వెళ్తేనే పార్టీకి, కార్యకర్తలకు మనుగడ ఉంటుందన్నారు. పార్టీ లైన్ ప్రకారమే ప్రతి ఒక్కరూ నడుచుకోవాలని సూచించారు. తెలంగాణలో అమలయ్యే సంక్షేమ పథకాల అమలును ఇంటింటికీ వెళ్లి వివరించాలన్నారు. అలాగే ఎన్నికల మ్యానిఫెస్టోలు ప్రకటించిన పథకాలను కూడా పూర్తిగా అర్థమయ్యేలా వివరించాలన్నారు. ప్రతి గ్రామంలోని బూత్‌లో వచ్చే మెజార్టీయే ప్రాతిపాదికన వచ్చే రోజుల్లో ఆశావహులకు పదవులు దక్కుతాయన్నారు. కాంగ్రెస్ ప్రకటించిన హామీలను ఆ పార్టీ అధికారంలో ఉన్న రాజస్తాన్, ఛత్తీస్‌గఢ్, హిమాచల్‌ప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల్లో ఎందుకు అమలు చేయడంలేదో ప్రజలకు వివరించాలన్నారు.

### కడియం గెలుపుకోసం కృషి చేస్తా..

రైతుబంధు సమితి రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్యే రాజయ్య మాట్లాడుతూ జనగామ బీఆర్ఎస్ ఇన్‌చార్జ్‌గా, స్టేషన్‌ఘన్‌పూర్‌గా శాసనసభ్యుడిగా ఎమ్మెల్యే అభ్యర్థులుగా ఉన్న ఇద్దరు ఎమ్మెల్సీలను గెలిపించే బాధ్యత తనపై ఉందన్నారు. భేషజాలు లేకుండా పార్టీ కోసం పని చేసి పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. గ్రూపు రాజకీయాలు, వర్గాలతో పార్టీకి నష్టం వచ్చే అవకాశముందన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి గెలుపు కోసం తనవంతు కృషి, పూర్తి సహకారం అందిస్తానన్నారు.



మాట్లాడుతున్న రాజయ్య

### నియోజకవర్గ ప్రజల రుణం తీర్చుకోలేనిది..

ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి మాట్లాడుతూ తనకు వ్యక్తిగత ఎజెండాలు లేవని, నియోజకవర్గ అభివృద్ధే నా ఎజెండా అన్నారు. తనకు రాజకీయ జన్మనిచ్చింది ఘన్‌పూర్ నియోజకవర్గమేనని, ప్రజల రుణం తీర్చుకోలేనిదన్నారు. ఈ ప్రాంత నాయకులు ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్యే రాజయ్య సహకారంతో స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ అభివృద్ధి కోసమే కృషి చేస్తానని పేర్కొన్నారు. రాష్ట్రంలో సిద్దిపేట తర్వాత అభివృద్ధిలో ఘన్‌పూర్ నియోజకవర్గాన్ని నిలిపేందుకు పాటుపడుతానన్నారు. వందకు వంద శాతం మూడోసారి కూడా రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వమే వస్తుందన్నారు. కేసీఆరే సీఎం కాబోతున్నారని ఆశాభావం వ్యక్తం చేశారు. 55 ఏండ్లు అధికారంలో ఉన్న కాంగ్రెస్ నాయకులు అప్పుడు లేని అభివృద్ధి ఇప్పుడు చేస్తామని వస్తున్నారని, వారి మాటలు నమ్మవద్దని తెలిపారు. వారి మాటలు నమ్మి ఓటు వేస్తే ఆగమైపోతామన్నారు. అందరం కలిసి పని చేద్దాం ఘన్‌పూర్ గడ్డపై గులాబీ జెండాను మరోసారి ఎగురవేద్దామన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ దళితబంధు, గృహలక్ష్మి పథకాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ఏనుగు రాకేశ్ రెడ్డి, జనగామ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎడవెల్లి కృష్ణారెడ్డి, ఘన్‌పూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ రాజు, కార్పొరేటర్ ఏ రాధికరెడ్డి, అన్ని మండలాల పార్టీ మండలాధ్యక్షులు, ఎంపీపీలు, జడ్పీటీసీలు, వైస్‌ఎంపీపీలు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, రైతుబంధు స మితి సభ్యులు, పీఏసీఎస్ చైర్మన్లు, డైరెక్టర్లు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కడియం

# కడియంను భారీ మెజార్టీతో గెలిపించాలి

**ఇంటింటా ప్రచారం చేస్తున్న నాయకులు, కార్యకర్తలు**

ధర్మసాగర్, నవంబర్ 5: స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ బలపర్చిన ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి గెలుపు కోసం ఆదివారం మండలంలోని శాయిపేట, తాటికాయాల, తదితర గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటా ప్రచారం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ఈ నెల 30న నిర్వహించనున్న అసెంబ్లీ ఎన్నికల్లో కడియం శ్రీహరి కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. మళ్లీ సీఎంగా కేసీఆర్‌ను గెలిపించాలని కోరారు. ఇప్పుడు అమలవుతున్న సంక్షేమ పథకాలు మరింతగా పెంపొందిస్తామని, రైతులకు పంటల పెట్టుబడికి ఆర్థిక సాయం పెంచనున్నట్లు వారు ఎన్నికల మ్యానిఫెస్టోలోని అంశాలను వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌ల ఫోరం మండలాధ్యక్షుడు పెసరు రమేశ్, శాయిపేట గ్రామ సర్పంచ్ రవీందర్ యాదవ్, రత్నాకర్, మల్లేశం, ఉప సర్పంచ్ రాజు, కుమార్, వెంకట్రాజం, మహిళలు బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



ధర్మసాగర్: శాయిపేటలో ఇంటింటా ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



లింగాలఘనపురంలో..

### మ్యానిఫెస్టోను ప్రతి ఇంటికీ చేర్చాలి..

లింగాలఘనపురం: సీఎం కేసీఆర్ నూతనంగా ప్రకటించిన ఎన్నికల మ్యానిఫెస్టోలో పొందుపరిచిన అంశాలను, పథకాలను ప్రతి ఇంటింటికీ చేర్చాలని మాజీ జడ్పీటీసీ గంగసాని రంజిత్‌రెడ్డి అన్నారు. స్టేషన్‌ఘన్‌పూర్ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరిని గెలిపించాలంటూ, కుందారంలో ఆదివారం ఇంటింటా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు పర్యాయాలు ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించిన పథకాలతో పాటు, వాటిల్లో లేని ఎన్నో సంక్షేమ పథకాలను సైతం సీఎం కేసీఆర్ రా ష్ట్రంలో అమలు చేస్తూ అందరివాడిగా గుర్తింపు తెచ్చుకున్నారన్నారు. బీఆర్ఎస్‌కు ఈ మండలంలో ఎదురే లేదన్నారు. అయినప్పటికీ కార్యకర్తలంతా ఐక్యంగా శ్రమించి కడియం శ్రీహరిని భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, పాలమాకుల నర్సయ్య, కొత్తపెల్లి నర్సింహులు, గంగపు రంనర్సింహులు, యాదగిరి, రాంచందర్, యాకన్న, పరుశరాములు, నాగరాజు, జయరాం, నరేశ్, సతీశ్, రమేశ్, భాస్కర్ పాల్గొన్నారు.

# బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నాయకులు

**గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన కడియం శ్రీహరి**

జఫర్‌గఢ్, నవంబర్ 5 : మండలంలోని ఒబులాపూర్, ముగ్దుంతండా గ్రామాలకు చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి సమక్షంలో ఆదివారం బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా కడియం శ్రీహరి వారికి గులాబీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. బీఆర్ఎస్‌లో చేరిన వారిలో ఆయా గ్రామాలకు చెందిన భాస్కర్‌నాయక్, సునిల్ నాయక్, నాగాచారి, సంతోష్‌తో పాటు 20 మంది గులాబీలో చేరగా, కడియం శ్రీహరి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ కర్ణాకర్‌రావు, సర్పంచ్ నీరజారెడ్డి, గ్రామ అధ్యక్షుడు అనిల్‌కుమార్ తదితరులు ఉన్నారు.



రఘునాథపల్లి: కడియం శ్రీహరి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన నాయకులు

### అభివృద్ధిని చూసి బీఆర్ఎస్‌లో చేరికలు..

రఘునాథపల్లి : రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న పలు అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీల నుంచి బీఆర్ఎస్‌లో చేరుతున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి అన్నారు. మండలంలోని రామన్నగూడెం గ్రామానికి చెందిన వివిధ పార్టీల యూత్ నాయకులు హనుమకొండలో కడియం శ్రీహరి సమక్షంలో ఆదివారం బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి కడియం కండువా కప్పి సాధారంగా ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వివిధ పార్టీల నుంచి బీఆర్ఎస్‌లో చేరిన వారికి సముచ్ఛిత స్థానం కల్పిస్తామని, ప్రతి ఒక్కరూ కారు గుర్తుకే ఓటు వేసేలా ప్రచారం చేసి, తనను మెజార్టీతో గెలిపించాలని విన్నవించారు.



జఫర్‌గఢ్ : కాంగ్రెస్ నాయకులను బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న కడియం శ్రీహరి